# పోగొట్టుకున్న పర్సును యజమానికి అప్పగించిన చిన్నారి

బద్వేలు , డిసెంబర్ 29, ప్రభాతవార్త



బద్వేల్ మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన పారం వెంకటరమణ గాండ్ల వీధిలో నడుచుకుంటూ వెళ్లే సమయంలో తన పర్సును పోగొట్టుకున్నారు. ఈ పర్సులో రూ.11,500 నగదు, ఏటీఎం కార్డులు, క్రెడిట్ కార్డులు ఉన్నాయి. ఈ పర్సును శ్రీ చైతన్య స్కూల్‌లో చదువుతున్న ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏక వర్ణిక గుర్తించింది. ఆమె తల్లి మహేశ్వరి, తండ్రి చంద్రాయుడు. పర్సు దొరికిన వెంటనే ఏక వర్ణిక ఎటువంటి ఆలస్యం చేయకుండా బద్వేల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి, పర్సు యజమానికి అందజేయాలని పోలీసులకు తెలిపింది. పోలీసులు విచారణ చేపట్టి పర్సు యజమాని పారం వెంకటరమణ ను గుర్తించి స్టేషన్‌కు పిలిపించారు. ఈ సందర్భంగా బద్వేల్ అర్బన్ ఇన్‌స్పెక్టర్ చిన్నారి ఏక వర్ణిక చేతుల మీదుగానే పర్సును యజమానికి అందజేశారు. ఈ ఘటనలో ఏక వర్ణిక చూపిన నిజాయితీ, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ఇన్‌స్పెక్టర్ అభినందించారు. అలాగే పాపను మంచి విలువలతో పెంచిన తల్లిదండ్రులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రతి విద్యార్థి కూడా ఇలాంటి మంచి నడవడికను అలవర్చుకుని, విలువలతో జీవించాలని పిలుపునిచ్చారు.


# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 30 డిసెంబర్ 2025


## న్యాయవాదులు ధర్నా

రాయచోటి డిసెంబర్ 29 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలని రాయచోటి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రాయచోటిలో ధర్నా నిర్వహించారు. ఈరోజు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి కోర్టు గేటు బయట నిరసన వ్యక్తపరిచారు. అనంతరం కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహించి వుయ్ వాంట్ జస్టిస్ అంటూ కేకలు వేస్తూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే యధావిధిగా కొనసాగించాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# మూడు ముక్కలాటకు మంత్రివర్గం ఆమోదం

**జనవరి ఒకటి నుంచి కొత్త జిల్లాలో పరిపాలన**

**మంత్రివర్గ సమావేశంలో కన్నీటి పర్యంతమైన మంత్రి**

**రాష్ట్రంలో అతిపెద్ద జిల్లాగా కడప**

**రాజంపేట రెవిన్యూ డివిజన్ మనుగడ ప్రశ్నార్థకమే**

రాజంపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త







అన్నమయ్య జిల్లా మూడుముక్కలాటకు ఎట్టకేలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది .రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగించేందుకు రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎంత ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. రాయచోటి నియోజకవర్గాన్ని మదనపల్లె కేంద్రంగా పనిచేసే జిల్లాలో కలుపుతున్నట్టు ప్రకటించగానే మంత్రి కన్నీటి పర్యంతమయ్యారు. భావోద్వేగాన్ని కంట్రోల్ చేసుకోలేకపోయారు. మంత్రివర్గ సమావేశం నుంచి వెలుపలికి వస్తు కూడా కన్నీరు తుడుచుకుంటూ వచ్చారు. సహచర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మంత్రిని ఓదార్చుతూ వెంట వెళ్లారు. కొద్దిసేపటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాంప్రసాద్ కి ఫోన్ చేశారు. విడిలేని పరిస్థితిలోనే రాయచోటి నియోజకవర్గాన్ని మదనపల్లిలో కలవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని నచ్చ చెప్పారు.అంతేకాకుండా రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి బాధ్యత తనకు వదిలివేయాలని సీఎం మండిపల్లిని ఓదార్చారు. ఇకపోతే మూడు ముక్కలాట వెనుక జనసేన అధినాయకత్వం జిల్లా కేంద్రం విషయంలో చేసిన ఒత్తిడి ఫలించినట్టు తెలుస్తోంది. రాజంపేటలో జిల్లా కేంద్రం చేయాలని లేదంటే రైల్వే కోడూరు తిరుపతి జిల్లాలో కలపాలని జనసేనాని పవన్ కళ్యాణ్ పట్టుబట్టినట్లు సమాచారం .కడప, అన్నమయ్య జిల్లాలలో గెలిచిన ఒక సీటుకు కూడా న్యాయం చేయకపోతే పార్టీ శ్రేణులలోకి ప్రతికూల సంకేతాలు వెళ్తాయని చెప్పినట్లు సమాచారం. ఫలితంగానే రాయచోటి నియోజకవర్గ ఏ కాకిగా.మారింది దీంతో రాయచోటికి ఊహించని విధంగా దెబ్బ పడింది. ఇకపోతే జిల్లాల పునర్ విభజన ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో భవిష్యత్తులో రాజంపేట ,రాయచోటి రెవిన్యూ డివిజన్ల భవిష్యత్ ప్రశ్నార్థకమే అని చెప్పవచ్చు. ఎందుకంటే విభజనలో భాగంగా రాజంపేట ను



కన్నీటితో బయటకు వస్తున్న మంత్రి

కడప జిల్లాలో కలిపారు. ఆరు మండలాలు ఉన్న రాజంపేట నియోజకవర్గం లో జగన్ హయాంలోనే ఒంటిమిట్ట, సిద్దోటం మండలాలు కడప జిల్లాలో కడప డివిజన్ లో కలిపారు. తాజాగా రాజంపేట నియోజకవర్గం కడప జిల్లా లోనికి మారిన నేపథ్యంలో తిరిగి ఆ రెండు మండలాలు మరలా రాజంపేట డివిజన్లో కలుపుతారని సమాచారం. లేదంటే నాలుగు మండలాలతో రాజంపేట రెవెన్యూ డివిజన్ మనుగడ అనుమానమే. రాష్ట్రంలోనే కడప జిల్లా ఎనిమిది నియోజకవర్గాలతో పెద్ద జిల్లాగా అవతరించింది. నూతన సంవత్సరం ప్రారంభం నుంచి మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లాలో పరిపాలన ప్రారంభం కానుంది. అలాగే మూడు జిల్లాలలోకి వెళ్లిన మూడు నియోజకవర్గాల రెవెన్యూ, ఆయా శాఖల రికార్డులు కూడా ఆయా జిల్లా కేంద్రాలకు వెళ్ళనున్నాయి. జనవరి 1 తరువాత రికార్డులు తరలించే ప్రక్రియ ప్రారంభం కానుంది.

## మదనపల్లె జిల్లా కేంద్రంగా క్యాబినేట్ ఆమోదం

**రాయచోటి మదనపల్లె జిల్లాలో విలీనం**

**జిల్లాగా అన్నమయ్యపేరే ఖరారుకు ఆమోదం**



కలెక్టరేట్ భవనం కానున్న సబ్‌కలెక్టర్ కార్యాలయం

మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా కేంద్రంగా ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో సోమవారం జరిగిన క్యాబినేట్ సమావేశంలో ఆమోదం తెలిపారు. రాయచోటి నియోజకవర్గాన్ని మదపపల్లె జిల్లాలో విలీనానికి ఆమోద ముద్ర వేశారు. అయితే మదనపల్లె జిల్లా కేంద్రంగా ఏర్పటైనా జిల్లా పేరు మాత్రం అన్నమయ్యగానే నామకరణం చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లో ప్రభుత్వం అధికారికంగా గెజిట్‌ను విడుదల చేయనున్నట్లు క్యాబినేట్ మంత్రి వర్గంలో వెల్లడించారు. ఇన్నాళ్ళు అన్నమయ్య జిల్లాలో ఉన్న రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలోకి రాజంపేటను కడప జిల్లాలోకి విలీనం చేస్తూ ఆమోదం తెలిపారు. రాయచోటిని మాత్రం మదనపల్లె జిల్లాలోకి విలీనం చేశారు. జిల్లా పరిపాలన కేంద్రం మాత్రం మదనపల్లెలో ఉంటుంది. ప్రస్తుతం మదనపల్లె జిల్లాలోకి తంబళ్ళపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు, రాయచోటి ఐదు నియోజకవర్గాలు రానున్నాయి. చిత్తూరుజిల్లాలో ఉన్న పుంగనూరును మదనపల్లె జిల్లాలోకి విలీనం చేశారు. పేరుకు మదనపల్లె జిల్లా అయినా అధికారికంగా అన్నమయ్యజిల్లాగా ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఇక్కడి ప్రాంత వాసులు కొద్దిగా నిరుత్సాహానికి గురవుతున్నారు. ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లె పేరును జిల్లా కేంద్రంగా ప్రకటించాల్సి ఉందని పలువురు మేధావులు, ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు చెబుతున్నారు. అన్నమయ్యకు మదనపల్లెకు ఎలాంటి సంబంధం లేదని, అన్నమయ్య రాజంపేట నియోజకవర్గానికి చెందిన వాసిగా ఉండడం పట్ల మదనపల్లె జిల్లాకు అన్నమయ్య పేరు పెట్టడం సమంజసం కాదంటూ ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మదనపల్లె జిల్లా కేంద్రంలో అధికారులు పరిపాలన చేసేందుకు భవనాలు సైతం సిద్ధం చేశారు. బ్రిటీష్‌కాలం నాటి భవనాలే నేడు జిల్లా కేంద్ర భవనాలుగా మారనున్నాయి.

## కల్తీ మద్యం కేసులో తంబళ్లపల్లె కోర్టుకు జనార్దన్ రావు

తంబళ్లపల్లె డిసెంబర్ 29 ప్రభాతవార్త ః



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మొలకలచెరువు కల్తీ మద్యం కేసులో ఏ వన్ ముద్దాయి జనార్దన్ రావు తో పాటు మరో నలుగురిని ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లె కోర్టుకు హాజరు పరిచారు. కల్తీ మద్యం కేసులో నిందితులుగా ఉన్న ఏ1 జనార్దన్ రావు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, రమేష్ బాబు, అల్లా బక్ష లను విచారణ నిమిత్తం ఎక్సైజ్ పోలీసులు మదనపల్లి సబ్ జైలు నుండి మూడు రోజులు కస్టడి కి తీసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. సోమవారం మధ్యాహ్నం నిందితులకు పోలీస్ కస్టడీ ముగియడంతో తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎక్సైజ్ పోలీసులు పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య హాజరుపరిచారు. జె సి జె కోర్టు జడ్జి ఉమర్ ఫరూక్ నిందితులకు రిమాండ్ చెప్పడంతో వారిని రిమాండ్ నిమిత్తం మదనపల్లి సబ్ జైలుకు తరలించారు.

## పేరు ముందు బీటెక్ ఎంత బొగస్సో నీ మాటలు అంతే బోగస్

**బోగస్ మాటలు మాని అభివృద్ధి పనులు చేయి బీటెక్**

**వైకాపా హయాంలోనే వాటర్ గ్రిడ్ స్కీమ్ కు శంకు స్థాపన**

**మీ ఘనత వల్లే ఐదు లక్షల పించన్లు కోత**

**అబద్ధాల హామీలతో మహిళలకు కుచ్చు టోపీ**

**18 నెలల పాలనలో అభివృద్ధి శూన్యం**

**పెరిగిన అరాచకాలు, జూదం , హింస**

**ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**

పులివెందుల, డిసెంబర్ 29 , ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి

టీడీపీ ఇంచార్జి బీటెక్ రవి నీ పేరుకు ముందు ఉన్న బిటెక్ ఎంత బొగాస్సో నీ మాటలు కూడా అంతే బొగస్సు అని బొగస్సు మాటలు మాని అభివృద్ధి పనులు చేయాలని, అపద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మహిళలకు కుచ్చుటోపీ పెట్టింది మీరు కాదా అని, మీ ఘనత వలన ఐదు లక్షల పించన్లు కోత పడింది అని మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే ప్రజలు నష్టపోతారని మీ సలహా దారుడు చెప్పలేదా అని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి బీటెక్ రవిని ప్రశ్నించారు. బీటెక్ రవి ఏడాది పాలనపై చేసిన వ్యాఖ్యలకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి స్పందించి ప్రతి వ్యాఖ్యలు చేశారు. స్థానిక వైకాపా క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిటెక్ రవి వాస్తవాలు మాట్లాడితే మంచిది అని గడిచిన 18 నెలల పాలనలో పులివెందుల నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. రేషన్ డీలర్లు రేషన్ బియ్యం సరిగ్గా పంచలేదని ఆర్డీటకు ఫిర్యాదులు చేసినది కేవలం పేదలందరికీ రేషన్ బియ్యం అందాలన్నది మా ఆలోచన మాత్రమే అన్నారు. గృహ నిర్మాణంకి సంబంధించి చేసిన పనులకంటే ఎక్కువే నిధులు ఇచ్చామని మీ పాలనలో మిగిలిన 8వేల ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందజేయండి అని సలహా ఇస్తే ఏ మాత్రం పట్టించుకున్నారా అనిప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తల పైన తప్పుడు కేసులు పెట్టడంలో మీరు ఘనత సాధించా రన్నారు. ప్రతి మహిళకు 18 వేల రూపాయలు ,నిరుద్యోగ అభివృద్ధి 3 వేల రూపాయలు రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇస్తామనీ చెప్పి ఇవ్వకుండా మహిళలను రైతుల్ని మోసం చేయడంలో ఘనత సాధించారని మా హయాంలో 66 లక్షల పెన్షన్లు వచ్చేవి మీ ప్రభుత్వం వచ్చాక ఐదు లక్షల పెన్షన్లను తీసేసి ఘనత సాధించారన్నారు. ఈ ప్రాంతానికి కృష్ణ జలాలు వస్తున్నాయంటే రాజశేఖర్ రెడ్డి పుణ్యమే అని గండికోటలో ఐదు టీఎంసీలు కూడా నిలువ చెయ్యలేని పరిస్థితిలో ఉంటే ముంపు గ్రామాలకు వెయ్యి కోట్ల రూపాయలు చెల్లించి 26 టీఎంసీలను నిల్వ సామర్థం పెంచాం అని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో ప్రస్తుతం 10 టీఎంసీల నీరును నిలువ ఉంచగలిగె స్థాయికి చేరుకున్నాం అని ఈ ప్రాంత ప్రజలకు రైతులకు అందరికీ తెలుసు అని ఇది అంత వైయస్ రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి వలనే అన్నారు. ఇప్పటికైన మాటలు మాని అభివృద్ధి పనులు చేయాలని వాస్తవాలు తెలుసుకోనీ మాట్లాడితే మంచిది అని బిటెక్ రవి కి సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , వేముల మండల ఇంచార్జ్ నాగేళ్ల సాంబశివారెడ్డి, మదూరు మాజీ సర్పంచ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబులవారిపల్లిలో పారిశుద్ధ్య పనులు

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు** వార్త ప్రభావం



ఓబులవారిపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఓబులవారిపల్లి లో పారిశుద్ధం పడకేసిందని వార్తా కథనానికి పంచాయతీ అధికారులు సెక్రెటరీ బాలసుబ్రమణ్యం మరియు.. ఈవోపీఆర్డీ రెడ్డి స్పందించడంతో మురికి నీరు రోడ్డుపైకి వెళుతున్న నీటిని శుభ్రం చేయించి డ్రైనేజీ కాలువలు మరమ్మతులు చేయించి ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కార మార్గాలు చూపడంతో ప్రజలు వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా మురికి నీరు ఎక్కడ డ్రైనేజీ కాలువలను నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ నివేదికలు పంపుతున్నట్లు ఎంపీడీవో తెలిపారని అధికారులు తెలిపారు ఏది ఏమైనా వార్తా పత్రిక పారిశుధ్యం పై వార్తా కథనానికి స్పందించినందుకు పలువురధికారులకు ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కడప క్రైం, డిసెంబరు 29, ప్రభాతవార్త:



జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వద్ద ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 16 ఫిర్యాదులు పీజీఆర్ఎస్‌కు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తేవచ్చన్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకుంటున్నారు. వాటిపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, మహిళా పీఎస్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలల సహాయవాణి 1098 గోడ పత్రికల ఆవిష్కరణ



కడప, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ఇబ్బందుల్లో ఉన్న పిల్లలకు సహాయం అవసరమైనప్పుడు ఏ పిల్లవాడైనా లేదా ఆందోళన చెందిన పెద్దైనా 1098కు డయల్ చేయవచ్చునని డి ఆర్ ఓ మరియు ఇన్‌చార్జ్ జెసి ఎం. విశ్వేశ్వర నాయుడు తెలిపారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సభా భవన్ నందు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తోన్న బాలల సహాయ వాణి 1098 గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ బాలల సహాయవాణి 1098 అనేది భారతదేశంలో 24 గంటలు, 365 రోజులు అందుబాటులో ఉండే ఉచిత అత్యవసర టోల్ ఫ్రీ సేవ అని,ఇబ్బందుల్లో ఉన్న పిల్లలకు సహాయం అవసరమైనప్పుడు ఏ పిల్లవాడైనా లేదా ఆందోళన చెందిన పెద్దైనా 1098కు డయల్ చేయవచ్చునని ఈ సేవ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తోందని ఇది పిల్లల అత్యవసర అవసరాలకు స్పందిస్తుందని మరియు వారిని దీర్ఘకాలిక సంరక్షణ మరియుపునరావాస సేవలతో అనుసంధానిస్తుందనన్నారు. వైద్య సహాయం, ఆశ్రయం, ఆహారం, కౌన్సెలింగ్, రక్షణ వంటి సేవలు అందిస్తుందనన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు మహిళా సాధికారిత అధికారి పి. రమాదేవి మాట్లాడుతూ "బాల్య వివాహ ముక్త భారత్" (Child Marriage Free India) అభియాన్ దేశవ్యాప్తంగా బాల్య వివాహాలను నిర్మూలించడానికి చేపట్టిన జాతీయ కార్యక్రమమని,. బాల్య వివాహాలు పిల్లల హక్కులను దెబ్బతీస్తాయని, విద్య మరియు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయనన్నారు.బాలల హక్కుల రక్షణకు మరియు సమాజంలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేశారు.



## నిరక్షరాస్యుల వద్ద అధిక డబ్బులు వసూలు చేస్తున్న వారికి కౌన్సెలింగ్

కడప క్రైం, డిసెంబరు 29, ప్రభాతవార్త:



కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఆధ్వర్యంలో కడప వన్‌టౌన్ సీఐ చిన్న పెద్దయ్య, ఎస్సైలు, సిబ్బంది సహకారంతో కలెక్టరేట్ వద్ద ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్‌కు వచ్చే నిరక్షరాస్యుల నుంచి వారి ఫిర్యాదులు (అర్జీలు) రాసిస్తూ వారి వద్ద నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. వారు భవిష్యత్తులో ఎవరి వద్ద డబ్బులు తీసుకోకుండా వార్నింగ్ ఇచ్చి సోమవారం కడప తహసీల్దార్ వద్ద బైండోవర్ చేయించి పంపారు. పీజీఆర్ఎస్‌కు వచ్చే ఫిర్యాదుదారులు ఎవరికి కూడా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కడప వన్‌టౌన్ సీఐ చిన్నపెద్దయ్య తెలిపారు. కలెక్టరేట్ వద్ద పిటీషన్ రాయడానికి కొంత మంది సిబ్బందిని జిల్లా కలెక్టర్ నియమించడం జరిగిందని కావునా నిరక్షరాస్యులైన ఫిర్యాదుదారులు వారి వద్దకు వెళ్లి ఫిర్యాదులు ఉచితంగా రాయించుకోవచ్చని తెలిపారు. కావునా ఫిర్యాదుదారులు ఎవరూ కూడా ఫిర్యాదులు రాయడానికి డబ్బులు ఇచ్చి రాయించుకోవాల్సిన అవసరం లేదని ఫిర్యాదులు ఉచితంగా రాసి ఇస్తారని వన్‌టౌన్ సీఐ తెలిపారు.

## నాణ్యమైన పరిష్కారం చూపాలి

కడప, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.



## జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ గుండెపోటుతో ఆకస్మిక మృతి

**- నివాళులు అర్పించి సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ**

కడప క్రైం, డిసెంబరు 29, ప్రభాతవార్త:

జిల్లా పోలీసు కార్యాలయ ఏవో కె.వి.రమణ(56) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. రమణకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయన భౌతిక కాయాన్ని జిల్లా పోలీసు కార్యాలయానికి తరలించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ రమణ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదపు ఎస్పీ రమణయ్య, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సీఐ చిన్న పెద్దయ్య, డీపీఓ సూపరింటెండెంట్లు శ్రీనివాస నాయక్, సురేష్, ఆర్ఐలు శివరాముడు, సోమశేఖర్ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం

**ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**

**మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



సిఎం సహాయనిధి చెక్కులు ఇస్తున్న ఎమ్మెల్యే

సిఎం సహాయనిధి పేదలకు ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం రూరల్ మండలంలోని అంకిశెట్టిపల్లి, పొన్నూటిపాలెం, వేంపల్లి గ్రామ పంచాయితీల్లో పది మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి రూ.13లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అనారోగ్యాలకు గురైనపుడు వైద్యచికిత్సల్లో పెట్టిన బిల్లులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయనిధి కింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బసినికొండ సమీపంలోని రూ.5లక్షలతో సిసిరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ప్రజా అవసరాల మేరకు రోడ్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఉదయం తొలుత ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

## ఆదిత్య కళాశాలలో ఐఈటిఈ శాఖ ప్రారంభం

**మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ది ఇనిస్ట్యూటీషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీర్స్ (ఐఈటిఈ) విద్యార్థిశాఖ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని టెక్నోవేటర్స్ సహకారంతో ఏర్పాటు చేశారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డిలు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాముడు విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసి విద్యార్థులు వృత్తినపుణ్యాభివృద్ధిలో ఐఈటిఈ వంటి వృతి సంస్థల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ముఖ్య అతిధిగా సెంటర్ ఫర్ డెవలప్‌మెంట ఆఫ్ టెలిమాటిక్స్ బెంగుళూరుకు చెందిన సైంటిస్టు విజయకుమార్ హాజరయ్యారు.

## భూ రీ-సర్వేతో రైతులకు లబ్ది

**పార్లమెంటరీ కార్యదర్శి పఠాన్**

**మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా నిర్వహిస్తున్న భూ రీ-సర్వే కార్యక్రమంతో రైతులకు లబ్ది చూకూరుతుందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్ ఖాన్ తెలిపారు. సోమవారం రెవెన్యూ అదికారులతో కలసి పోతబోలు గ్రామంలో భూ రీసర్వేపై ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు భూ రీసర్వే చేసుకోవడం వల్ల భూములు కొలతలు నిక్కచ్చిగా ఉంటాయన్నారు. గత ప్రభుత్వ హాయాంలో భూముల కొలతల్లో భారీగా తేడాలు వచ్చాయని రైతులకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం రీసర్వేను ప్రారంభించిందన్నారు. ప్రతి రైతు రెవెన్యూ అధికారులు నిర్వహించే రీ సర్వేకు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో డిటి మౌళా సర్వేయర్ సుబ్రమణ్యం, విఆర్‌ఓ నారాయణ, మాజీ ఎంపిపి జికె.వెంకటరమణ, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కమీషన్‌తో బిసి కులగణన చేపట్టాలి

**బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు**

**మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్రంలో ప్రత్యేక కమీషన్‌తో బిసి కులగణన చేపట్టాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం ముందు బహుజనసేన ఆధ్వర్యంలో బిసి ప్రతిఘటన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం ప్రకారం బిసి జనగణన పూర్తి అయిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో బిసిబిల్లు తీర్మాణం చేయాలన్నారు. వెనుకబడితన తరగతుల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ప్రత్యేక కమీషన్ ద్వారా అంచనా వేయాలన్నారు. బిసి కమీషన్ ఆధారంగానే వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాసులు, సిపిఐ సాంబశివ, ఏఐటియుసి ముభాకర్, విఆర్‌పిఎస్ పులి శ్రీనివాసులు, వడ్డెరసంఘం క్రిష్ణయ్య, బహుజన సేన నాయకులు భానుప్రకాస్, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో 2025 విఫలం కావడం శోచనీయం

**వేంపల్లి: డిసెంబర్ 29 (ప్రభాత వార్త)**



నరేంద్ర మోడీ పాలనలో 2025 సంవత్సరం విఫల సంవత్సరముగా తయారు కావడం దురదృష్టకరం, శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2025వ సంవత్సరంలో కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక విధాలుగా వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ అదః పాతాళానికి పడిపోయింది. ఒక డాలర్ విలువ రూ 91.04. దీనివలన భారతీయ విద్యార్థులకు విదేశీ విద్య భారమైంది. భారత్ దిగుమతులపై ఆర్థిక భారం పడింది. ఇంటర్నేషనల్ మానిటరీ పండు ప్రకారం 2025లో భారతదేశపు తలసరి ఆదాయం 2008 డాలర్లు.ప్రపంచ దేశాలలో మనది 144వ ర్యాంకు.సంతోష సూచిక లో మనది 144 వ ర్యాంక్. ఏ కోణంలో చూసిన 2025 వ సంవత్సరం మోడీ పాలనలో విఫల సంవత్సరంగా తయారైంది. కనీసం 2026 నూతన సంవత్సరమైనా సఫల సంవత్సరం కావాలని ఆశిద్దామని తులసి రెడ్డి అన్నారు.మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం,ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపి రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, నాగరాజు, ఐచర్ రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కలసపాడు, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

కలసపాడు మండల ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక భాగంగా బద్వేల్ ఆర్డిఒ గా పనిచేస్తున్న ఆర్డీవో చంద్రబాబు అధ్యక్షత వహించారు. ఆయన దృష్టికిమండలంలోని అన్ని గ్రామాలలో లోని అర్జీలు 39 వచ్చాయని కొన్నింటిని అక్కడే పరిష్కారం చేశామని ఆయన తెలిపారు. కొన్ని త్వరగా పనులు చేయమని మండల తహసిల్దార్ కు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఎంపీడీవో, వీఆర్వోలు పాల్గొన్నారు.



## తప్పిపోయిన వృద్ధురాలిని కుటుంబసభ్యులకు అప్పగింత




**వేంపల్లె డిసెంబర్ 29 (ప్రభాత వార్త)**

వేంపల్లె పట్టణంలో గత శుక్రవారం నాలుగు రోడ్ల కూడలిలో మతిస్థిమితం లేని విధంగా వ్యవహరిస్తున్న ఒక మహిళా వృద్ధురాలు తిరుగుతుందంటూ స్థానిక వ్యక్తులు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లాకు ఫోన్ చేయగా ఆయన స్పందించి నాలుగు రోడ్ల కూడాకి చేరుకొని అసలే చలికాలం కావడంతో ఆమె ఆరోగ్య రీత్యా రాజీవ్ కాలనీలోని అమ్మ ఆనాధ ఆశ్రమంలో నిర్వాహకులు వెంకటసుబ్బయ్య ఆధీనంలో ఉంచి ఫేస్బుక్ సోషల్ మీడియా వాట్సాప్ మాధ్యమంలో ఆ పెద్దమ్మ ఫోటో వీడియోలు పోస్ట్ చేసి వారి కుటుంబ సభ్యులకు చేరేలా సహకరించండి అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ రహమతుల్లా కోరగా ఫేస్బుక్ లో చూసి గుర్తించిన కడపకు చందిన వృద్దురాలి కుటుంబ సభ్యులు నిన్న రాత్రి రహమతుల్లాకు ఫోన్ చేసి ఈరోజు ఉదయం వేంపల్లె రాజీవ్ కాలనీకు చేరుకుని ఆమెను తీసుకు పోవాలని వచ్చిన వారి కుటుంబ సభ్యులకు ఆమ్ ఆద్మీ పార్టీ రహమతుల్లా ఆశ్రమ నిర్వాహకులు వెంకటసుబ్బయ్య వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆమెను అప్పగించినందుకు వారి కుటుంబ సభ్యులు రహమతుల్లాకు వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ కు, వెంకటసుబ్బయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఆప్ మండల సభ్యులు శీలీదీ గోస్, అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను సన్మానించిన బిజెపి నేతలు.

**తంబళ్లపల్లె డిసెంబరు 29 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె ఎస్సై టి అనిల్ కుమార్ ను తంబళ్లపల్లె మండల బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం ఉదయం ఎస్సై అనిల్ కుమార్ ను దుశ్శాలవులు, పూల మాలలతో సన్మానించి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని కోరారు. దీనిపై ఎస్ఐ అనిల్ కుమార్ వారిని అభినందించి ప్రతి ఒక్కరు మండలంలో నేర రహిత సమాజం కోసం పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు వెంకటరమణ, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రామస్వామి రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, యుగంధర్, కొటాల మల్లికార్జున, మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణుల ఘనంగా సంబరాలు



**సిద్ధవటం డిసెంబర్ 29 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలాన్ని కడప జిల్లాలో కలవడంపై సిద్ధవటంలో టిడిపి శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు రాజంపేట ఇంచార్జి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో, నిరంతర కృషి ఫలితంగా సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలో కలపడం సాధ్యమైంది. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ సిద్ధవటం పట్టణంలో బాణాసంచా పేల్చి ఒకరినొకరు స్వీట్లు పంచుకొని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,యువనేత నారా లోకేష్ ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించారు. మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కడపలో కలపడం వలన ఈ ప్రాం అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఏ నాగమునిరెడ్డి మండల అధ్యక్షులు కె రాజశేఖర్ యాదవ్, మాజీ జడ్పిటిసి చలమయ్య యాదవ్, నిత్యపూజకోన మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి, శీది సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి రామ్ ప్రసాద్ యాదవ్,తెలుగుయువత ఉపాధ్యక్షుడు నాగభూషణం నాయడు,తెలుగు రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మల్లు వెంకటసుబ్బారెడ్డి,బొగ్గిడివారిపల్లి మాజీసర్పంచ్ గంగానంద రెడ్డి, పార్లశ్రీనివాసులు, గంజి సుబ్బరాయుడు, పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## యూటీఎఫ్ డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరణ




యూటీఎఫ్ డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరిస్తున్న దీవైఈవో లోకేశ్వర్ రెడ్డి

**పీలేరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

నూతన సంవత్సరం 2026కు సంబంధించి యూటీఎఫ్ రూపొందించిన డైరీలు, క్యాలెండర్లను డీవైఈవో లోకేశ్వరెడ్డి. ఎంఈవో పద్మావతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీవైఈవో మాట్లాడుతూ యూటీఎఫ్ రూపొందించిన డైరీలో ప్రభుత్వ ఉత్తర్వులు, ఉపాధ్యాయులకు సంబంధించిన విలువైన సమాచారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు శివారెడ్డి, మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు..

## ఫిర్యాదులపై విచారించి చర్యలు తీసుకోవాలి

**దువ్వూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదుల సమస్యలపై వెంటనే విచారణ చేపట్టి పరిష్కరించాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులచే ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల వద్ద నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాల్లో కొలతలపై ఎక్కువగా సమస్యలు వస్తున్నాయని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం కొత్తగా పట్టా దారు పాస్ పుస్తకాలను అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని వాటిని త్వరలో అందజేస్తామన్నారు. సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివకుమార్, ఏపీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కలికిరి ఆసుపత్రిని తనిఖీ చేసిన డీసీహెచ్ఎస్



**కలికిరి, డిసెంబరు 29, ప్రభాతవార్త:**

కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా సేవల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డా.లక్ష్మీప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కలిగేలా సేవలు అందించాలని వైద్య సిబ్బంది సమయపాలన పాటంచాలని సూచించారు. ఆసుపత్రి సిబ్బంది ఎవరైనా లంచం అడిగితే వెంటనే వైద్యాధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. మందులన్నీ అందుబాటులో ఉంచాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఓపీ, ఐపీ, డెలివరీలు, ఈహెచ్ఆర్, ఎన్‌టీఆర్ వైద్యసేవ, ఏబీహెచ్ఏ ఎఫ్ఆర్ఎస్, ల్యాబ్, పార్మసీ, లేబర్ రూం, ఆపరేషన్ థియేటర్, డైట్ రికార్డులను తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు, ఎన్టీఆర్ వైద్యసేవను మెరుగుపరచమని ఆదేశించారు. కొత్త భవనంలో మాతా శిశు వైద్య సేవలు, ఎక్స్‌రే, ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాత భవనం రెనోవేషన్‌లో ఉండడం వల్ల తాత్కాలికంగా ఓపీ ఐపీ సేవలు కొత్త భవనంలో కొనసాగిస్తున్నామని, 2 లేదా 3 రోజుల్లో పాత భవనంలోకి వార్డులను మార్చమని వైద్యాధికారిని ఆదేశించారు. పాము కాటుకు, కుక్క కాటుకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయన తెలిపారు. హార్ట్ అటాక్‌కు సంబంధించిన రూ.40వేలు విలువ చేసే టెనెక్టప్లేస్ ఇంజెక్షన్ అందుబాటులో ఉందని గుండెనొప్పి వచ్చినప్పుడు ఈసీజీ తీసుకొని అవసరమైతే వైద్యులు ఆ ఇంజెక్షన్ ఇస్తారని ఈ సదుపాయాన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పవన్‌కుమార్, శశికుమార్ రాజు, ఆశాలత, వెంకటేష్, అన్వేష్, ఇన్‌ఛార్జి హెడ్ సిస్టర్ వనజమ్మ, ఫార్మాసిస్ట్ నవీన, రేడియోగ్రాఫర్, వెంకటరమణ, మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ టీడీపీ కార్యకర్తగా వాసనూరి చల్లయ్య

**కలికిరి, డిసెంబరు 29, ప్రభాతవార్త:**



పీలేరు నియోజకవర్గంలో తెదేపా నిర్వహించిన సుపరిపాలన కార్యక్రమాన్ని బూతులెవెల్ స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించడంతో తెదేపా కేంద్ర కార్యాలయం మండలంలోని పత్తేగడ పంచాయతీ కొటాలకు చెందిన వాసనూరి చల్లయ్యను ఉత్తమ కార్యకర్తగా కేంద్ర కార్యాలయం గుర్తించింది. దీంతో తెదేపా కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తమ పత్రాన్ని పంపించారు. ఈ పత్రాన్ని సోమవారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, టీడీపీ కార్యకర్త అయిన వాసనూరి చల్లయ్యకు ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వాసనూరి చల్లయ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నల్లారి కుటుంబానికి వీర విధేయుడిగా ఉంటూ వారి కుటుంబం గెలుపు కోసం కృషి చేస్తూ వచ్చానన్నారు. పీలేరు ఎమ్మెల్యే కిశోర్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం తనకు సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెదేపా బలోపేతానికి మరింత బాధ్యతగా పని చేస్తానన్నారు. తెదేపా ఉత్తమ కార్యకర్తగా ఎంపికైన చల్లయ్యను పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

## రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ గా ఎస్పీ మహమూద్



**ప్రొద్దుటూరు డిసెంబర్ 29 ప్రభాతవార్త**

రాయలసీమ విద్యావంతులు వేదిక కడప జిల్లా కన్వీనర్ గా ప్రముఖ కవి రచయిత ఎస్పీ మహమ్మద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం విద్యావంతుల వేదిక జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా కమిటీ కన్వీనర్గా మహమ్మద్ ను ఎన్నుకోగా కోకన్వీనర్లుగా లెక్చరర్ జగదీష్ అడ్వకేట్ హరిత జెన్ కో జేఏఓ హమీద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రాయలసీమను నిరక్ష్యం చేస్తూ అమరావతి పోలవరం మీదనే సీఎం చంద్రబాబు దృష్టి పెట్టడం జరుగుతున్నది అన్నారు. వేలకోట్లతో నిర్మిస్తున్న రాజధాని అమరావతి కృష్ణానది వరదలకు మునగకుండా మరో 7 వేల కోట్లతో ఎత్తిపోతల ప్రాజెక్టులకు నిధులు వెచ్చిస్తున్న చంద్రబాబు కు రాయలసీమకు నికరజలాలను సకాలంలో అందించగల సిద్దేశ్వరం అలుగు నిర్మించడానికి 200 కోట్లు పెట్టడానికి మాత్రం మనసు రాదన్నారు. ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్నా కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామన్న మాటలు చంద్రబాబు నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ వివి జిల్లా కమిటీ సభ్యులుగా బొంతల భాస్కర్ ,దర్బార్ భాష, డాక్టర్ దస్తగిరి వడ్ల లక్ష్మీదేవి లను ఎన్నుకున్నారు.

## ఆ నలుగురి పాత్రలో మే ఐహెల్ప్‌యు

**ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త**



అన్నవరం నందు డి.హుస్సేనమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష ్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,కృప ఆగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు ప్రసన్న కుమార్, సురేష్ పాల్ ,సాయి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భూపేష్‌రెడ్డిని కలిసిన అట్లూరు నాయకులు

**బద్వేలుఅర్బన్ ,డిసెంబర్ 29, ప్రభాతవార్త**



విజయవాడ సీఎం క్యాంపు కార్యాలయంలో కడప జిల్లా అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని సోమవారం అట్లూరు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మన్యం మహేశ్వర్ రెడ్డి, మన్యం సుధాకర్ రెడ్డి, బో రెడ్డి జగదీశ్వర్ రెడ్డి తదితరులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్లారు.

## 50 శాతం సబ్సిడీ తో దాణ పంపిణీ




**సుండుపల్లి, డిసెంబర్ 29,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ముదుంపాడు గ్రామపంచాయతీలో సోమవ్వార సహాయ సంచాలకులు పశువర్ధక శాఖ డాక్టర్ రవి కుమార్ ఆధ్వర్యంలో పశువులకు దాణ పంపిణీ కార్యక్రమమ్ ఉన్న సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు మరియు మండల అధ్యక్షులు రమేష్ నాయుడు ఇరువురును ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగిందని పాడి రైతులకు 50 శాతం సబ్సిడీతో 450 బస్తాల దాణను వారిచేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలియజేసారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాడి రైతుల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పశుపోషణ రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, రైతులకు అవసరమైన సబ్సిడీలు, సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్య సహాయకులు శ్రీమతి బ్యూలగ్రేస్, జనసేన మహిళ రెడ్డిరాణి, బాల గంగాధర్ గోపాల మిత్ర రెడ్డప్ప, ముని నాయక్ పాల్గొన్నారు.

## స్టార్టర్ వయర్లు దొంగలను పట్టుకోండి.

**మైదుకూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**



మండలంలోని జీవి సత్రం, వనిపెంట, పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాలలోని గ్రామాలలో గత రెండు నెలలుగా జరుగుతున్న రైతుల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు స్టార్టర్ వయర్లు దొంగతనాలపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ తెలిపారు. మైదుకూరు పట్టణంలోని డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్, పట్టణంలోని విద్యుత్ డివిజన్ విద్యుత్ డిఇ.బి.లక్ష్మీపతి, కలసి బద్వేల్ రెవిన్యూ డివిజన్ ప్రాంత మైన మైదుకూరు, బద్వేల్ నియోజకవర్గంలోని గ్రామాలలో జరుగుతున్న రైతుల విద్యుత్ వస్తువుల దొంగతనాలపై చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది. పై సమస్య పరిష్కారం కొరకు రైతు సేవా సమితి నాయకత్వం ఆ గ్రామల రైతులతో కలిసి దశల వారి ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని రమణ తెలిపారు.ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో సంజీవ రాయుడు, కాన గూడూరు రామ్మోహన్, శ్రీనివాసులు, సోమశేఖరయ్య, పోలయ్య, నరసింహులు, ముత్యాల చెన్నాయుడు, రైతులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించడమే 'సుపరిపాలన

**పీలేరు డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



"సుపరిపాలన" పేరుతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, సమాజానికి మరియు, ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకురావడం సంక్షిప్తంగా సుపరిపాలన అందించడంలో క్షేత్రస్థాయిలో భాగస్వాములైన క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జ్ లకు నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. ప్రజల అవసరాలు తీరుస్తూ, పారదర్శకంగా జవాబు దారి తనంతో సామాజిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగా వ్యవహారాలను నిర్వహించే మానవ హక్కులను గౌరవిస్తూ సాగించడంలో ప్రధాన పాత్ర పోషించిన వారికి కలికిరి ఎమ్మెల్యే కార్యాలయంలో గౌరవ ప్రధంగా నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి తగ్గించడం, సక్రమంగా ఉపయోగించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన "సుపరిపాలన" ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 36 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు రేషన్ మాఫియాను అరికట్టలేరా

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త**



గత కొన్ని నెలలుగా ప్రొద్దుటూరు నందు పోలీసుల మీదనే దాడులు చేస్తు,రెవెన్యూ అధికారులను బెదిరిస్తున్న రేషన్ మాఫియాను అడ్డుకోవడంలో రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్ల అధికారులు ఎందుకో అలసత్వం వహిస్తున్నారని, వీరినే లెక్క చేయకుండా డైరెక్ట్ గా పాయింట్లు నుంచే రేషన్ డిపోల నుండి లారీలకు లారీలు తరలిపోతూ ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని రాయలసీమ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూలపాక ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. కొన్ని నెలల కిందట రేషన్ మాఫియా మరీ బరితెగించి పోలీసుల మీదనే దాడి చేశారని, రేషన్ మాఫియాలో లుకలుకలుకు సంబంధించి వారికి వారే కొట్టుకొని కేసుల వరకు వెళ్లారని, కొన్నిసార్లు రాగులు,గోధుమపిండి,చక్కెర కూడా అమ్ముకున్న దాఖలాలు ఉన్నాయని కొంతమంది చెబుతున్నారని, నిజా నిజాలు తేల్చాల్సిన రెవిన్యూ అధికారులు మొద్దు నిద్రపోతున్నారు అని, ప్రొద్దుటూరులో అసలు ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కావడం లేదని, ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని అమ్ముకుంటూ ఉంటే ఎందుకు కొంతమంది ప్రేక్షక పాత్ర వహిస్తున్నరన్నరు. ఈ నెల చివరి నుండి రేషన్ షాపులకు సరుకులు వెళ్తాయని కానీ ఆ వెళ్లే సరుకులు ఎక్కడికి పోతాయో తెలియడం లేదని,, కొంతమంది రేషన్ డీలర్లు పక్కకు దారి మళ్ళించే విషయం గురించి ఎవరూ పట్టించుకోవడంలేదని, తక్షణం చర్యలు తీసుకోవాలని రెవిన్యూ మరియు పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని, ప్రజా సంఘాలు ఎప్పుడు కూడా ప్రభుత్వ మరియు రెవెన్యూ పోలీస్ అధికారులకు మద్దతుగానే ఉంటామన్నారు.

## సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

**పులివెందుల, డిసెంబర్ 29 ,ప్రభాత వార్త:**



రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడం లో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుండా కేవలం ఆర్భాటాలకు మాత్రమే ఫోజులు ఇస్తున్నారనీ కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల పట్టణంలోని తన నివాసం వద్ద ప్రజా దర్బార్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ నలుమూలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు అర్జీలు తీసుకొని సమస్యలను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని కేవలం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించడం లో చొరవ చూపడం లేదన్నారు. రానున్నది మన ప్రభుత్వం మళ్లీ రామరాజ్యంలో జగనన్న ప్రచారంచక పాలన సాగుతుందన్నారు. ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజా దర్బార్ కు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి పట్టణాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఆందోళన వద్దు

**లక్కిరెడ్డిపల్లి: డిసెంబర్ 29 ప్రభాతవార్త**



స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఆందోళన వద్దు అవగాహానే తప్పనిసరని మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరామయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్ మాస్టర్ మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హెచ్ఓడి విష్ణుప్రసాద్‌ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేల గడ్డియందు గల క్రిములు వల్ల వచ్చే స్క్రబ్ టైపస్ వ్యాధిపై అందరిలో అవగాహన అవసరమని ఆందోళన వద్దన్నారు. తీవ్ర తల, ఒంటి నొప్పులతో కూడిన జ్వరం, శరీరము పై దద్దుర్లు, కండ్ల కళక లక్షణాలతో మొదలయ్యే "స్క్రబ్ టైపస్" వ్యాధి రికెట్షియా అనే బాక్టీరియా సంక్రమణ జరుగుతుందన్నారు. రక్త పరీక్షల ద్వారానే కనుగొనే ఈ వ్యాధి వ్యక్తినుండి వ్యక్తికి రాదని, ప్రాణాంతకమే లేని ఈ వ్యాధికి వ్యాక్షిన్లు లేవని, వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా ఎలుకలు, చుంచు, చిట్టి ఎలుకలు పందికొక్కులు నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, శివ కుమార్, శివరంజని, దీప్తి (సిహెచ్ఓ) ఎంఎల్‌హెచ్‌పిలు ఆరోగ్య కార్యకర్తలు బేబీ, భూదేవి, పుష్పలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులందరూ రీసర్వేకి సహకరించండి

**రాయచోటి డిసెంబర్ 29 ప్రభాతవార్త**



జనవరి రెండవ తేదీ నుంచి ఆరు నెలల పాటు భూముల రీ సర్వే నిర్వహిస్తామని రైతులందరూ సహకరించాలని రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ సురేష్ రైతులకు తెలిపారు. వివరాల్లోకెళ్తే చిన్నమండెం మండలం కేసాపురం గ్రామంలోని, దేవులపేట సచివాలయంలో రీసర్వే ప్రాజెక్టు ద్వారా రీసర్వే గ్రామసభను చిన్నమండెం తహసిల్దార్ నరసింహులు ఆదేశానుసారం ఈరోజు ఇక్కడ భూముల యొక్క రి సర్వే గ్రామసభ సదస్సు ఏర్పాటు చేశారని డిప్యూటీ తాసిల్దార్ సురేష్ తెలిపారు. రీ సర్వే చేసే కాలంలో మీ భూముల సమస్యలు ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకొస్తే, మీకు భూములు యొక్క సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మండల సర్వేయర్ శ్యామల మాట్లాడుతూ మీ భూములు యొక్క తగాదాలు కానీ, అన్నదమ్ముల బాగా పరిష్కారంలో తేడాలు ఉన్న, భూముల యొక్క గట్టు విషయంలో తేడాలు ఉన్నా, ఆన్లైన్లో తప్పులు అలాంటి విషయాలను తమ దృష్టికి తీసుకొస్తే మేము పై అధికారుల ఆదేశానుసారం రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శిల్ప, విలేజ్ రెవెన్యూ అధికారి మనిల దేవి, విలేజ్ సర్వే నవీన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**తంబళ్లపల్లె డిసెంబర్ 29 ప్రభాతవార్త ః**



మండలంలోని పంచాలమర్రి గ్రామ పంచాయతీకి భవన నిర్మాణానికి తాసిల్దార్ శ్రీనివాసులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గత కొన్ని రోజులుగా పంచాయతీ భవనానికి కేటాయించిన స్థలంలో ఓ వ్యక్తి ఆక్రమణకు ప్రయత్నించగా అధికారులు, కూటమి నాయకులు అడ్డుకున్నారు. ఈ వివాదం కొనసాగుతూ రావడంతో చివరికి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఎస్సై అనిల్‌కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో థామస్ రాజా, కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, వీఆర్వో వెంకటేష్ సమావేశంలో తాసిల్దార్ పంచాయతీ భవన నిర్మాణానికి కేటాయించిన భూమి ప్రభుత్వందేనని ఎవరు అడ్డుకోవడానికి వీలులేదని, స్థలం ఖాళీ చేయించి భవన నిర్మాణం పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# మదనపల్లి వద్దు, కడప ముద్దు

**లక్కిరెడ్డిపల్లి కడప జిల్లాలో చేర్చాలి**

**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త**



మదనపల్లి వద్దు కడప ముద్దు లక్కిరెడ్డిపల్లి కడప జిల్లాలో చేర్చాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ జేఏసీ నాయకులు విశ్వనాథ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ క్రాంతి కుమార్‌కు రాయచోటి ప్రాంతాన్ని కడప జిల్లాకు మార్చాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా లక్కిరెడ్డిపల్లి తాలూకుగా ఉన్న సమయంలో కూడా కడప జిల్లాలో ఉన్నదని ప్రస్తుతం జిల్లాలు వేరు కావడంతో రాయచోటి ప్రాంతాన్ని మదనపల్లె జిల్లాలో విలీనం చేయకుండా కడప జిల్లాకు మార్చాలన్నారు. మదనపల్లి చాలా దూర ప్రాంతం, తెలియని ప్రాంతమని 90 కిలోమీటర్లు మదనపల్లికి వెళ్లలేమని కడప జిల్లాలో చేర్చాలని కోరారు. అధికారులు ఎలాగైనా స్పందించి రాయచోటి ప్రాంతాన్ని కడప జిల్లాకు మార్చాలని ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరును తిరుపతిలో కలపడం హర్షించదగ్గ విషయం

**రైల్వే కోడూర్ డిసెంబర్ 29 ప్రభాతవార్త**



రైల్వేకోడూర్ నియోజకవర్గాన్ని తిరుపతి కేంద్రంలో కలపడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఈ జేఏసీ నాయకులు ముత్యాల పెంచలయ్య, ఎస్ఎన్ శ్రీనివాసులు, విక్టరీ నరసింహారెడ్డి, ఆదర్శ చెంగల్ రాజు, సిల్వర్ బెల్స్ అధినేత ఎంవి కుమార్, గోపి, షిరిడి సాయి కళాశాల అధినేతలు చెంగల్ రాజు, రత్నం, శ్రీ సాయి బాలాజీ అధినేతలు శ్రీనివాసరాజు, బాబు ధరణి స్కూల్ అధినేత సుకుమార్, డాల్ఫిన్ స్కూల్‌అధినేత పంజం శ్రీవర్ధన్‌రెడ్డి తోపాటు టిడిపి సీనియర్ నాయకులు సంఘరాజు రవి కుమార్ రాజు, మాజీ సర్పంచ్ పుష్పలత, సయ్యద్ అహ్మద్, హేమరాజు, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, సూరప రాజు పల్లి మాజీ సర్పంచ్ సురపరాజు సుబ్బరాజులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ మొదటి నుంచి రిలే నిరాహార దీక్షకు సహకరించిన అన్ని పార్టీల వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటిసిఎం పవన్ చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఇంతకు సహకరించిన ప్రభుత్వ పెద్దలకు సర్వదా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఏర్పాటు చేయాలి

**ఎడ్యుకేషన్ డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



నగరంలో దేశ స్వాతంత్ర్య పోరాట యోధుడు, ఆజాదీ సమరశీలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో కడప నగరపాలక సంస్థ మేయర్ సురేష్ కుమార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ మాట్లాడుతూ నగరం సుందరీకరణలో భాగంగా పలుచోట్ల అనేక విగ్రహాలు ఏర్పాటు చేశారని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క విగ్రహం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. నగరంలోని ప్రజలకు ప్రేరణగా నిలిచే విధంగా ప్రముఖ ప్రాంతంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జయవర్ధన్ పేర్కొన్నారు. మేయర్ స్పందించి, నగరపాలక సంస్థ స్థాయిలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు రాజేంద్ర ప్రసాద్ ఓబయ్యా పాల్గొన్నారు.

# మాజీ సైనికుడి పై రియల్టర్ల దాడి

**ప్రాణహాని ఉందంటూ మాజీ సైనికుడు లక్ష్మిప్రసాద్ రెడ్డి ఆవేదన**




**మదనపల్లెక్రైమ్, డిసెంబర్ 29 ప్రభాతవార్త.**

దేశ భద్రత కోసం సరిహద్దులో 17 ఏళ్ల పాటు సేవలు అందించిన మాజీ సైనికుడిపై రియల్టర్లు దాడి చేసి చితకబాదారు. మాజీ సైనికుడు భూమిని ఆక్రమించుకునేందుకు వారు ప్రయత్నిస్తున్నట్లు మాజీ సైనికుడు ఆరోపించారు. పోలీసులు సైతం మాజీ సైనికుడికి న్యాయం చేయకుండా కేసు నిర్వీరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించాడు. బాధితుడు మాజీ సైనికులతో కలిసి సోమవారం మదనపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా బాధితుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పీలేరుకు చెందిన తను భారత సైన్యంలో 17 ఏళ్ల పాటు సేవలు అందించి రిటైర్ అయ్యానన్నారు. తనకు పీలేరు మండలం, బోడుమల్లవారిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 658/1ఎ లో పూర్వీకుల నుంచి సంక్రమించిన 1.27 ఎకరాల భూమి ఉందన్నారు. అయితే తన భూమి పక్కనే రియల్టర్లు వేరే వాళ్ళ భూమి కొని, తమ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేశారన్నారు. కావున అధికారులు చొరవ చూపి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు, మాజీ సైనికులు రెడ్డెప్ప రెడ్డి, దామోదర్ రెడ్డి, సుబ్బరాయుడు, జనార్ధన్, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీపతి, రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కుమార్తె ఆచూకీ కనుగొనండి : బాధితులు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



వారం రోజుల కిందట తమ కుమార్తెను తీసుకెళ్లిన కొంత మంది నుండి కాపాడి న్యాయం చేయండి అంటూ సీతం పల్లెకు వృద్ధ దంపతులు కోరారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ తమ కుమార్తె మైనర్ అని, ఈ నెల 20 నుండి కనిపించకుండా పోయిందని, ఆ రాత్రి అంతా వెతికినా కనిపించలేదన్నారు. తర్వాత రోజు ఉదయం విచారించగా చాపాడు మండలం రామదాసు పల్లె కు చెందిన ఓ మైనర్ యువకుడు కిడ్నాప్ చేశారని, వారికి మా గ్రామంలోని కొందరు సహకరించారని వివరించారు. తమ కుమార్తె కిడ్నాప్‌పై ఎస్పీని కలవగా మహిళా పోలీసు స్టేషనుకు రెఫర్ చేశారన్నారు. అక్కడ డీఎస్పీ వారం రోజులైనా ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. తమ కుమార్తె వుందో లేదో కూడా తెలియడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా పోలీసులు తమ కుమార్తె ఆచూకీ కనుగొని తమకు న్యాయం చేయాలని కోరారు.

**చర్చలేకుండానే కోట్లలో మున్సిపల్ బడ్జెట్**

# 10 నిమిషాలలో ఆమోదమెలా : ఇర్ఫాన్ బాష

**ప్రొద్దటూరు డిసెంబర్ 29 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మున్సిపల్ సమావేశంలో ఎలాంటి చర్చ లేకుండానే వంద కోట్ల బడ్జెట్ ఆమోదం తెలపడం వెనక అధికార ప్రతిపక్ష నాయకుల రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారేమోనని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష అనుమానం వ్యక్తం చేశారు. సోమవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన కీలక కౌన్సిల్ సమావేశాన్ని కేవలం పది నిమిషాల్లోనే ముగించడం వెనుక మున్సిపాలిటీ పెట్రోల్ బంక్‌కు సంబంధించిన రూ.1.23 కోట్ల లావాదేవీలపై చర్చ తప్పించుకునే ప్రయత్నమేనన్నారు. ప్రజా సమస్యలపై చర్చించే కన్నా ప్రారంభోత్సవాలకే ఎమ్మెల్యే అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. పది నిమిషాల్లోనే కీలక కౌన్సిల్ సమావేశం ముగియడం చూసి, ఇరు పార్టీల కౌన్సిలర్లు కూడా ఆశ్చర్యానికి లోనయ్యారని, ఈ పరిస్థితి ఏ విధంగా ఏర్పడిందో తమకే అర్థం కాలేదని వారు వ్యాఖ్యానించినట్లు ఇర్ఫాన్ భాష వెల్లడించారు. ఇప్పటివరకు పట్టణంలో పరిష్కరించిన ప్రధాన సమస్యల వివరాలు వెల్లడించాలని కోరారు. ప్రజల సొమ్ముతో గౌరవ వేతనాలు తీసుకుంటూ కనీసం పది నిమిషాలు ప్రజా సమస్యలపై చర్చకు సమయం కేటాయించలేకపోవడం బాధాకరమన్నారు. మున్సిపాలిటీ పెట్రోల్ బంక్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# మండల ఎంపిపిగా వెంకటరమణారెడ్డి

**రామసముద్రం డిసెంబర్ 29 ప్రభాతవార్త**



మండల ఎంపీపీగా వెంకటరమణారెడ్డి సోమవారం అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. మండల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు.

# మండల వైసీపీ కార్యకర్తలతో సమావేశం

**రామసముద్రం డిసెంబర్ 29 ప్రభాతవార్త**



మండలంలో సోమవారం మండల వైసీపీ నాయకులు కార్యకర్తలతో మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్తని సార్ అహ్మద్, అబ్జర్వర్ అనీషా రెడ్డి, రేవతి బీరంగి సమావేశం నిర్వహించడంజరిగింది .మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వీరు మాట్లాడుతూ మండలంలో వైసీపీ పార్టీ బలోపేతం లక్ష్యంగా కమిటీ నియామకాలు వేస్తున్నామని, మండల, గ్రామస్థాయి కమిటీలకు బాధ్యతలు అప్పగించి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కలిసికట్టుగా కష్టపడి జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చేసుకుందాం, జగన్ 2.0లో మొట్ట మొదటి ప్రాధాన్యత వైసీపీ కార్యకర్తలకు ఉంటుందని, మీ అభిప్రాయాలను గౌరవిస్తూ పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నా కేశవరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, స్టేట్ బిసి నాయకులు గెవన్న జడ్పీటీసీ రామచంద్రా రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్ జయరామి రెడ్డి,జిల్లా వైసీపీ నాయకులు దొడ్డి పల్లె ఆనంద,సి హెచ్ ప్రకాష్, రాధారెడ్డి,తిమ్మారెడ్డి,కేసీ పల్లె ఈ శ్వర్ రెడ్డి, జిల్లా బిసి నాయకులు, సుజ్జన మూర్తి,అబ్జర్వర్ తిమ్మయ్య, దర్శన్ గౌడ్,మండల వైసీపీ మైనారిటీ నాయకులు సర్దార్ బాషా మండల వైసీపీ బిసి నాయకులు రెడ్డి వీరే గౌడ్, సర్పంచ్ లు తిప్ప రాజు, వాలిరెడ్డి, ఉదయ్ శంకర్ రెడ్డి,బుడ్డారెడ్డి,జి కె చంద్ర,ఎల్ ఐ సి శ్రీనివాస్, కృష్ణమూర్తి, షాంషీర్ ,చంద్ర,జబీ,సిపిఐ నాగప్ప,ఎస్సి సెల్ కృష్ణప్ప,కొమ్ము నారాయణ స్వామి, చంద్రశేఖర్,, బాలాజీ,సి. సుబ్రహ్మణ్యం,పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఫోక్స్ చట్టంపై విద్యార్థులకు అవగాహన

**పెద్దమండెం డిసెంబర్ 29 ప్రభాతవార్త**



మహిళలను కించపరచడం టీచిగ్ చేయడం లైంగిక దాడికి పాల్పడడం చట్టరీత్యా నేరమని దీనిపై పోక్సుట్టం కింద కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రావణి సోమవారం కలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో సమీక్ష సమావేశంలో పాల్గొని విద్యార్థులకు చట్టంపై అవగాహన కల్పించారు. ఆకతాయిలు రౌడీషీటర్లు తాగుబోతులు గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టారీత్యా కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళలు విద్యార్థులు పాఠశాలలకు వచ్చే దారిలో ఇండ్లకు వెళ్లే సమయంలో వెంట పడడం ఈజీంగ్ చేయడం ఎవరైనా చేసిన మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇలాంటి నేరాలకు పాల్పడితే పోక్స్ చట్టం కింద కేసులు పెట్టి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ ఖాన్ కృష్ణమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీపై శిక్షణా తరగతులు

**కురబలకోట డిసెంబర్ 29 ప్రభాతవార్త**



మండలం అంగళ్ళుకు సమీపంలోని మీట్స్ డీమ్డ్‌టుబి యూనివర్సిటీకి చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఎథికల్ హ్యాకింగ్, సైబర్ సెక్యూరిటీలపై వారం రోజులు పాటు హాండ్స్ ఆన్ వర్క్‌షాకం కార్యక్రమంపై సోమవారం శిక్షణ తరగతులను ప్రారంభించారు. విజయవాడ చెందిన సుప్రజ టెక్నాలజీ పౌండర్ సంతోష్ మెంటర్ హాఫీద్ సెక్యూరిటీ అనా లిస్టులు కృష్ణకుమార్ మరియు డిఎన్ స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్. చంద్రప్రకాశ్ గుప్తాలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సంతోష్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను, ఎథికల్ హ్యాకింగ్ మరియు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన ఎంత కీలకమైందన్నారు. చివరి రోజున మరియు ప్రాక్టికల్స్ స్కిల్ సెషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు ముతరసు, ఫాతిమా బేగం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దారి సమస్యను పరిష్కరించిన అధికారులు

**కురబలకోట డిసెంబర్ 29 ప్రభాతవార్త .**



దళితుల దారి సమస్యను మండల అధికారులు సోమవారం పరిష్కరించారు. మండల కేంద్రమైన కురబలకోట నుంచి దళితవాడ, బీసీ కాలనీలకు బస్టాండ్ నుంచి నాలుగు కులాయిలు వీధి గుండా దళితవాడకు రాకపోకలు సాగించేవారు. ఆదివారం రాత్రి దళితవాడికి చెందినఆటో డ్రైవరు ఇంటికి వెళుతుండగా అక్కడ రోడ్డుకు అడ్డంగావేసి దళితులు వెళ్లేందుకు అభ్యంతరం తెలిపారు. . దీంతో అక్కడ దారి సమస్యపై గొడవ జరిగింది. ఈ వివాదముపై దళితులు రాత్రి ముదివేడు ఎస్ఐకు ఫిర్యాదు చేశారు. సోమవారం గ్రీవెన్స్‌డేలో కూడ కురబలకోట తహసిల్దార్‌కు దళితులు వివాదముపై ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం తహసిల్దార్ ధనుంజనేయులు, ఎంపీడీవో గంగయ్య,ఎస్సై మధు రామచంద్రుడు లు సంఘటన స్థలాలు పరిశీలించారు. సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. దీంతో దళితులు వర్షం వ్యక్తపరిచారు.

# సమస్యల పరిష్కరించాలని ఎంపిడిఓకు వినతి

**సిద్ధవటం డిసెంబర్ 29 ప్రభాతవార్త**

జగనన్న కాలనీవాసుల సమస్యలు పరిష్కారం చేయాలని సోమవారం ఎంపీడీవో ఫణి రాజకుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిరుపేదలను గుర్తించి జగనన్న కాలనీ నిర్మాణం చేపట్టి పక్కా గృహాలు మంజూరు చేశారని కాలనీలో మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నామని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల ముస్లిం మైనారిటీ నేత మహమ్మద్ గౌస్ భాష మాట్లాడుతూ జగనన్న కాలనీలో పేద బలహీన వర్గాలు చెందిన కుటుంబాలు ఉన్నాయని మౌలిక వసతులైన తాగునీరు, కరెంటు కల్పించాలన్నారు. ఎంపీడీవో ఫణి రాజకుమారి మాట్లాడుతూ జగనన్న కాలనీలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా పరిష్కారం చేస్తున్నామని తెలిపారు.

# రైతులకు యూరియా పంపిణీ

**ముద్దనూరు,డిసెంబర్ 29, ప్రభాతవార్త :**



మండలంలోని బొందలకుంట రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియాను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. యామవరం రైతు సేవా కేంద్రంలో యూరియా అందుబాటులో ఉందని అవసరం ఉన్న రైతులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. రానున్న రెండు రోజుల్లో కొర్రపాడు, శెట్టివారిపల్లె,కొత్తపల్లె,కొలవలి రైతు సేవా కేంద్రాలకు ఒక్కొక్క రైతు సేవా కేంద్రానికి 9.9 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా వస్తుంది అని అధికారులు సూచించిన మేరకే పంటలపై యూరియా వినియోగించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు కల్పన, మహిళా పోలీసు నందిని,పకృతి వ్యవసాయ సిబ్బంది ముని భూపాలుడు, శ్రీదేవి, యమున రైతులు పాల్గొన్నారు.

# ఎస్సైను కలిసిన టీడీపీ నాయకులు

**ములకలచెరువు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



ములకలచెరువు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ప్రతాప్‌ను సోమవారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలవతో పూలమాలవేసి ఎస్ఐని సన్మానించారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ త్యాగరాజు, మాజీ సర్పంచ్ సురేష్ లు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు కలిశారు. ఎస్ఐని కలిసిన వారిలో కె.వి రమణ, చాంద్‌భాషా, పాస్టర్ శ్రీనివాసులు, రమణ, రెడ్డప్ప, సుబ్బినాయుడు, రవిచంద్ర ఉన్నారు.

# యుటిఎఫ్ డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరణ




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కేవీ పల్లె,డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

2026 సంవత్సరానికి సంబంధించి నూతన డైరీలు, జీవోల సంపుటి, క్యాలెండర్లు కేవీ పల్లి మోడల్ స్కూల్‌లో మండల విద్యాశాఖ అధికారులు పి.రెడ్డి భాషా, యం. సుబ్రహ్మణ్యంరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వం విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు, డైరీలో ఉపాధ్యాయులకు సంబంధించిన విలువైన సమాచారం ఉందన్నారు. ఉపాధ్యాయులు దానిని చదువుకుని అనుసరించాలన్నారు. మదనపల్లి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. చంద్రశేఖర్ మాట్లాడుతు జనవరి ఒకటవ తేదీ నూతన సంవత్సరం సందర్బంగా పాఠశాలలన్నింటికీ కామన్ ఆప్షనల్ హాలిడే ప్రకటించాలన్నారు. అదేవిధంగా నూతన సంవత్సర కానుకగా సరెండర్ లీవ్ కు సంబంధించి డబ్బులు విడుదల చేయాలన్నారు. ఇంటీరియర్ రిలీఫ్ ఫండ్(ఐఆర్) 30శాతం ప్రకటించాలన్నారు. అనంతరం కె.వి పల్లి ఉన్నత పాఠశాల మరియు కలికిరి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 5000 రూపాయలు విలువచేసే యుటిఎఫ్ రూపొందించిన ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్స్ వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నాయక్, యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు రమణారెడ్డి, అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్, ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు వై.వి. రమణ, యుటిఎఫ్ నాయకులు జి.చంద్రయ్య జి. రాధాకృష్ణ, మోడం చంగల్ రాయుడు, రవి నాయక్, అప్రోజ్ ,అశోక్, ప్రభాకర, మదనమోహన్ రెడ్డి, పీరయ్య, మన్మధ చారి, నాగరాజు, ప్రవీణ్, అన్నయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా

**ముద్దనూరు,డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

మండలంలోని నల్లబల్లె గ్రామ వంక సమీపాన సోమవారం తెల్లవారు జామున కారు బోల్తా పడింది. స్థానికుల వివరాల మేరకు ముద్దనూరు నుంచి పులివెందులకు వెళుతుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ను తప్పించబోయి కారు పల్టీ కొట్టినట్టు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్ ఒకరే ఉండటంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. పులివెందుల ముద్దనూరు హైవే పనులు జరుగుతుండడంతో నిత్యం భారీ వాహనాలు ప్రయాణించడంతో రాత్రి సమయాలలో వరుస ఘటనలు చోటుచేసుకున్నాయని అధికారులు, కాంట్రాక్టర్లు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా...

**రామసముద్రం డిసెంబర్ 29 ప్రభాతవార్త**

మండలంలోని కేసీ పల్లె గ్రామంలో కొలువు తీరిన పురాతన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా 30 వతేదీ మంగళవారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసామని ఆలయ అర్చకులు అచ్యుతరావు, గ్రామస్థులు తెలిపారు. శ్రీవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసామన్నారు. తెల్లవారు జామునుంచి మధ్యాహ్నం వరకు ఉత్తర ద్వారం వద్ద శ్రీ వేణుగోపాలస్వామి వారి దివ్య స్వరూప దర్శనం చేసుకునే వీలు కల్పించడం జరుగుతుందన్నారు. మండలం నుండి కాక కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు హాజరవుతారని భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందన్నారు.

# సామాజిక తనిఖీ

**పీలేరు డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

2024-25 ఆర్థిక సంవత్సరమున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద చేపట్టిన పనులు మరియు పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణములు పనులపై సామాజిక తనిఖీ సమన్వయ సమావేశము మండల అభివృద్ధి అధికారి శివశంకర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమున ఉపాధి సిబ్బంది, సామాజిక తనికి సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో ఎంపీడీవో మాట్లాడుతూ మారిన సామాజిక తనిఖీ నిబంధనలు తెలియజేస్తూ రెండు నెలల వరకు సామాజిక తనిఖీ జరుగునని మరియు రికార్డులు సమయానికి సామాజిక తనికి సిబ్బందికి అందజేయాలన్నారు. ఈ సామాజిక తనిఖీ నేటి నుండి ప్రారంభం కానుందన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీర్ నాయక్, SRP. సూర్య పాల్గొన్నారు.

# జాతీయ నాయకులు నరేంద్రకు సన్మానం

**మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త**



ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిలో సొట్ట నరేంద్ర బాబు చురుకైన నేత అని, జాతీయ నేతగా ఎదగడమే ఆయన సమర్ధతకు నిదర్శనమని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం నాయకులు ఆరేటి వాసు ఆధ్వర్యంలో బెంగళూరు రోడ్డులోని కాలనీ గేటు నందు ఎంఎస్పీ జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నరేంద్ర బాబును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన వ్యవస్థాపకుడు (బివైఎస్) పునీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యపునాయుని చెరువు కట్ట సర్వే

**పీలేరు డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



కట్ట పరిశీలిస్తున్న తహశీల్దార్

పట్టణంలో ఉన్న అయ్యపునాయునిచెరువు సుందరీకరణకు సర్వే చేపడుతున్నట్లు తహశీల్దార్ శివకుమార్ తెలిపారు. సోమవారం అయ్యపునాయునిచెరువు పరిసరాలను, కట్టను పరిశీలించారు. చెరువుకు సంబంధించి రికార్డులు స్కెచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు చుట్టూ సర్వే చేపట్టి ఆక్రమణలను గుర్తించి చెరువు హద్దులను నిక్కచ్చిగా నిర్ణయించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మురగయ్య, మండల సర్వేయర్ రెడ్డిశేఖర. వీఆర్వోలు సిద్ధయ్య, కల్యాణి. ప్రసాద్. బాల్యకృష్ణ వినోద్. రవి. అశ్విని, ఇరిగేషన్ ఏఈ యూన్సీ పాల్గొన్నారు.

# ఓబిసి మోర్చా అధ్యక్షులుగా వెంకటరాముడు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ కడప జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులుగా ప్రొద్దుటూరు కు చెందిన ముప్పె వెంకటరాముడును నియమిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రకటించారు. ఈ విషయమై సోమవారం ఆయన వెంకటరాముడుకు నియామక పత్రం అందజేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయటంలో, పార్టీ పట్ల విశ్వాసం, నిబద్ధతతో, పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా అధ్యక్షుడు సూచించారు.

# స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

**కలసపాడు, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



చిన్ననాటి నుండే నైతిక విలువలు అలవర్చుకోవాలని వివేకానంద ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారులు చెముడూరి వీరాస్వామి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల ప్రదాన కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివేకానందుడి బోధనలు పై చైతన్య సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానందుడి వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉన్నతమైన లక్ష్యాలను సాధించడానికి ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలన్నారు. అనంతరం 144 మంది బాలికలకు విజయానికి మార్గం, స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు మహబూబ్ చాంద్, గురులక్ష్మి, అమరావతి, సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు హిందూ సమ్మేళనం

**కలసపాడు, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

కలసపాడు మండలం స్థానిక చిత్త మనోహర్ రెడ్డి కళ్యాణమండపం లో మంగళవారం హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు హిందూ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుంచి కల్యాణ మండపం వరకు హిందువులతో ర్యాలీ కోలాటం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచలానంద వీరాజనంద స్వామి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే శివరామ నంద సరస్వతి స్వామి, భక్తి ఛానల్ కామిశెట్టి వెంకట రమాదేవిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందువులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు

**పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం బద్వేల్ ఆర్డిఓ ఆఫీస్ ఏవో కి పోరుమామిళ్ల మండలం రాజా సాహెబ్ పేట లోని తిరువెంగళాపురం ఎస్సీలకు స్మశానం హద్దులు చూపించమని ఇంటర్నేషనల్ నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 1186, 118 7 లో ఒక ఎకరా గత 20 సంవత్సరాల కాలం నుండి చనిపోయిన వారిని అక్కడ దహన సంస్కారాలు చేసుకుంటున్నారని, స్మశానం కొరకు హద్దులు చూపించి రెవెన్యూ రికార్డులను నమోదు చేయాలని కోరారు.

## రైతుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి

తొండూరు డిసెంబర్ 29 ప్రభాతవార్త :



తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో చిన్నయ్య అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్‌ను పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య సందర్శించారు. ఈ సందర్బంగా మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ యొక్క పలు సమస్యలపై ఆర్డిఓకు వినతులను సమర్పించారు. ప్రతి గ్రామమునందు రైతుల యొక్క వన్ బి,అడంగల్ ఆన్లైన్ నందు నమోదు చేసి త్వరితగతిన వారి యొక్క ఫిర్యాదులను సరిచేసి తక్షణమే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణా రెడ్డి, మండల సర్వేయర్ రాఘవేంద్ర, ఆర్ఐ నాగరాజు, వీఆర్వో మధుసూదన్, రైతులు పాల్గొన్నారు.

## మల్లయ్య కొండకు పోటెత్తిన శివ భక్తులు

తంబళ్లపల్లె డిసెంబర్ 29 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండ మహాశివుని దర్శనానికి సోమవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి భక్తులు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేట్ వాహనాలు, కాలినడకన కొండకు చేరుకొని శివాలయంలో స్వామికి అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వాములు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అదేవిధంగా వెలుగు మల్లమ్మ, గౌరీ మాత ఆలయం, వీరన్నగెవి, భాగీరథి, ఎలకతీర్థంలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులకు ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండకిట్టల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## అర్జీదారుల సమస్యలు గడువులోపు పరిష్కారం

సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి

మదనపల్లె, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



చెవిటి మిషన్‌ను అందజేస్తున్న సబ్‌కలెక్టర్

పిజిఆర్ఎస్ సందర్భంగా సబ్‌కలెక్టరేట్‌లో ప్రజలు విన్నవించిన సమస్యలను గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సబ్‌కలెక్టర్ స్వీకరించారు. ఈసందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ నక్కలదిన్నె తాండాకు చెందిన వృద్ధురాలు ఎం.రాజమ్మ ఒక అర్జీ సమర్పించిందన్నారు. ఆమెకు చాలా కాలంగా చెవులు వినిపించడం లేదని సమస్యను పరిష్కరించాలని అర్జీరూపంలో వివరించిందన్నారు. వెంటనే స్పందించి ఎయిర్ ఎంపిరియడ్ మిషన్ తెప్పించి అర్జీదారులైన రాజమ్మకు అందజేశారు. దీంతో సబ్‌కలెక్టర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో ప్రజలు ఎక్కువుగా భూసమస్యలు, రోడ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి పిజిఆర్ఎస్‌లో విన్నవించడం జరిగింది.

## బాలికలపై లైంగిక దాడులపై అవగాహన




ముద్దనూరు,డిసెంబర్ 29, ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పిల్లలపై లైంగిక దాడుల నివారణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్టు వైద్యాధికారులు శ్రీకాంత్, కరిష్మా తెలిపారు. కేంద్రం చైల్డ్ సైకాలజిస్ట్ ఉదయ చంద్రిక, జమ్మలమడుగు ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం, రాష్ట్రీయ కిషోర స్వస్తియా కార్యక్రమం ఆడోల్సేసెంట్ కౌన్సిలర్ డి. బాల గురప్ప ఆధ్వర్యంలో పిల్లలపై లైంగిక దాడులను నిర్మూలించడానికి అవగాహన కల్పించి, మానసిక లైంగిక, మంచి చెడు పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పిల్లల రక్షణ చట్టాలైన ఫోక్సు చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామారావు, హెల్త్ అసిస్టెంట్ జయకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విశాల లక్ష్మి, ఐసిడిఎస్ సిబ్బంది మరియు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతలు




ఒంటిమిట్ట డిసెంబర్ 29 ప్రభాతవార్త

నియోజకవర్గమైన రాజంపేటను కడప జిల్లాలో చేర్చి అదేవిధంగా యధాతధంగా ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను జిల్లాలోనే ఉండే విధంగా మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు సోమవారం ఒంటిమిట్ట మండల నాయకులు కోదండ రామాలయం వద్ద కృతజ్ఞతలు తెలిపారు. బాణా సంచాలు పేల్చుతూ ఆనందోత్సవాల మధ్య హర్షద్వానాలు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ జేఏసీ ఆధ్వర్యంలో గడచిన రోజులనుంచి నిర్వహించిన ధర్నాలు ర్యాలీలు విజయాన్ని చేకూర్చాయన్నారు. తమ ఆవేదన అధికారుల ద్వారా ప్రభుత్వానికి తెలిసిందన్నారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు కడప జిల్లాలో కొనసాగించాలంటూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ప్రభుత్వానికి తామెప్పుడూ రుణపడి ఉంటామన్నారు. మండల ప్రజలు, నాయకులు కార్యకర్తలు జేఏసీ ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి తీపి మిఠాయిలు తినిపించుకుంటూ ప్రజాభిప్రాయం గెలిచింది, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మిజనార్ధనస్వామి వారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండల కేంద్రంలో కొలువైన శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాసం సందర్భంగా 14వ రోజు స్వామివారిని ఆలయ అర్చకులు పార్థసారథి బటర్ కులశేఖర్ బటర్ అర్చకుల బృందం వారిచే వేకువ జామున స్వామివారిని సుప్రభాతం తో మేలుకొలిపి స్వామి వారిని పన్నీరు, తులసి దళంతో అభిషేకాలు,అర్చనలు నిర్వహించి, పలు రకాల పుష్పాలతో స్వామిని అలంకరణ చేసి సహస్రనామాలు నిర్వహించి విశేషపూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సిద్ధవటం కడప జిల్లాలో విలీనంపై సంబరాలు



సిద్ధవటం డిసెంబర్ 29 ప్రభాతవార్త

ప్రజల మనోభావాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సిద్ధవటంలో సోమవారం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోవిలీనం చేపట్టడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల జేపీసీ కార్యవర్గ సభ్యుడు బండారు రాజగోపాలయ్య మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మండల జేఏసీ ఏర్పాటు,చేసి సిద్ధవటం, భాకరాపేట మాధవరం గ్రామాల్లో 12 రోజులకు పైగా రిలే నిరాహార దీక్షలు చలో కలెక్టరేట్ వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజల మనోభావాలు గుర్తించిన అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపడంతో అన్నమయ్య జిల్లా రాయచోటిలో సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల గెజిట్ నోటిఫికేషన్ రద్దుచేసి కడప జిల్లాలో విలీనం చేయడం సంతోషకరమని ప్రజలు, అధికారులు, డ్వాక్రా మహిళలు ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఒక్కరూ సహకరించడం పట్ల ఈరోజు విజయం సాధించామని తెలిపారు. అనంతరం మండల తాసిల్దార్ తిరుమల బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నేతలు, విద్యాసంస్థల అధినేతలు విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

పీలేరు డిసెంబర్ 29 ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని కలికిరి మండలంలోని గుండ్లూరు గ్రామంలో వెలసిన ప్రాచీన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30, 2025 నాడు ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని సుందరంగా అలంకరించడంతో పాటు ప్రత్యేక పూజలు, సేవలు, ఉత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం 7.00 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభమవుతుందని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేస్తే విశేష పుణ్యఫలాలు కలుగుతాయని శాస్త్రోక్త నమ్మకం ఉందని పేర్కొంటూ, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ చెన్నకేశవ స్వామి కృపకు పాత్రులవ్వాలని నిర్వాహకులు కోరారు.

## వైకుంఠ ఏకాదశికి ఆలయాల ముస్తాబు

పీలేరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



ముస్తాబైన వెంకటేశ్వరస్వామి ఆలయం

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయాలు ముస్తాబయ్యాయి. స్థానిక కడప రోడ్డు మార్గంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముమ్మర ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రిటైర్డ్ ఏఎస్పీ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆలయాల్లో మంగళవారం ఉదయం 4 గంటల నుంచి వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు తిరుపతి అన్నపూర్ణ క్యాటరింగ్ ఆర్.కె. చలపతి వారిచే అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. అలాగే పట్టణంలోని కోటపల్లెలో శ్రీ పద్మావతి అందాల్ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వైకుంఠ ఏకాదశికి సిద్ధమైనట్లు మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి తెలిపారు.

## రిపబ్లిక్‌డే పరేడ్ క్యాంప్‌నకు కె.అపర్ణ

కలికిరి డిసెంబరు 29, ప్రభాతవార్త:



కలికిరి జేఎన్‌టీయూఏ ఇంజినీరింగ్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఈసీఈ విభాగాధిపతి మరియు జాతీయ సేవా పథకం అధికారి డా.కె.అపర్ణ జనవరిలో ఢిల్లీలో నిర్వహించే ప్రతిష్టాత్మకమైన పరేడ్ క్యాంప్‌నకు ఏపీ మరియు తెలంగాణ రాష్ట్రాల నుంచి 18 మంది విద్యార్థులు మరియు కంటెంజెంట్ లీడర్‌గా డా.కె.అపర్ణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ జనవరి 1 నుంచి జనవరి 26 వరకు ఢిల్లీలో జరగబోయే రిపబ్లిక్ పరేడ్ క్యాంప్ కొరకు విద్యార్థులు శిక్షణలో పాల్గొని జనవరి 26న రాజ్‌పత్ నందు జరగే పరేడ్ క్యాంపులో పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి మరియు తదితర ప్రముఖులను సైతం కలిసే అవకాశం ఉంటుందన్నారు. జేఎన్‌టీయూఏ విశ్వవిద్యాలయం చరిత్రలోనే మొట్టమొదటిసారి జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి అపర్ణ ఎంపికవ్వడం పట్ల జేఎన్‌టీయూఏ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య, జేఎన్‌టీయూఏ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శారత, జేఎన్‌టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల కలికిరి ప్రిన్సిపల్ ఆచార్య వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య రమణారెడ్డి, ప్రత్యేకంగా అభినందించారు.

## అంగరంగ వైభవంగా హిందూ సమ్మేళననం



పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

ఈనెల 28వ తేదీన పోరుమామిళ్ల పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడిన హిందూ సమ్మేళనం నభూతో న భవిష్యత్తు అని బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్.సుప్రజ విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కార్యకర్తలు, హిందుత్వ సంస్థల ప్రతినిధులు, హిందుత్వ అభిమానులు సమిష్టి కృషితో పోరుమామిళ్ల పట్టణంలోని హిందూ బంధువులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించినందుకు వారి అందరికీ ప్రత్యేక ధన్యవాదములు ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమ్మేళనాలను ఘనంగా నిర్వహించాలని ఆమె కోరారు. సమాజంలో విలువల పరిరక్షణకు, ధార్మిక కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నా వంతు సహకారం అందిస్తూ, మాకు తెలిసిన అందరిని కూడా ఈ ధర్మకార్యంలో పాల్గొనేటట్లు చూస్తానన్నారు. పెద్దలు డాక్టర్ శివ రామానంద సరస్వతి ఈ సమ్మేళనంలో పాల్గొని, హిందువులు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే విషయాలపైన మార్గదర్శనం ఇవ్వడం ఈ సమ్మేళనంలో ఒక ప్రత్యేకత అని ఆమె అన్నారు.

## ప్రతి సమస్య పరిష్కారంనకు కృషి చేస్తాం




రాజుపాళెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులన్నిటిని పరిశీలించి ప్రతి సమస్యకు పరిష్కారం చేయుటకు కృషి చేస్తామని జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో సాయి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులు వాటి పరిష్కారము, పరిష్కారం నకు నోచుకోని ఫిర్యాదులను సమస్యలను తహసీల్దార్ ను, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. నేషనల్ హైవే భూసేకరణలో కోల్పోయిన భూమికి ప్రభుత్వం ఇచ్చే పరిహారం కొందరికి అందడం మరికొందరికి అందకపోవడంతో ఆ రైతులు వారి సమస్య ఆమే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో ఫోన్లో సంభాషించి త్వరలో పరిష్కారం చేస్తామని తెలిపారు. రీ సర్వే ప్రణాళిక బద్ధంగా పక్కాగా చేపట్టాలని, ప్రభుత్వ భూములు, కుంటలు, కాలువలు, రహదారులు పట్టా భూములలో లీనం కాకుండా చూడాలని తెలిపారు. రీ సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో జనవరి రెండో తేదీ నుండి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. టంగుటూరు ఎస్సీ కాలనీకి సంబంధించిన స్మశాన వాటిక సమస్యను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో రామనాథరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలకు వెంకన్న భక్తులు పాదయాత్ర

రామసముద్రం డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రామసముద్రం గోవింద భక్తులు గ్రామప్రజలు కలియుగ శ్రీ వైకుంఠ నాథ శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం సుమారు 400 మంది భక్తులు సోమవారం వారం తిరుమల కొండకు పాదయాత్ర చేస్తూ గోవిందా గోవిందా అంటూ నామ స్మరణలతో నూతన సంవత్సరం పర్వదినం రోజున తిరుల తిరుపతి వెంకన్న దర్శనం కోసం బయలుదేరారు.స్థానిక శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కట్టుకుని తిరుమలకువెళ్లి వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున స్వామివారిని దర్శనం చేసుకుని ముడుపులు చెల్లిస్తామని వారు తెలిపారు. గ్రామస్తులు, గందోడి ఆంజప్ప మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా నుండి సుమారు 16 సంవత్సరాలు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు వెంకన్నను దర్శించుకోవడం ఆనవాయితీ వస్తున్నట్లుచెప్పారు. భక్తులు పాదయాత్ర చేస్తున్నవారికి పలు వాహనాల్లో వెళ్లి అక్కడక్కడా భోజనాలు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని గందోడి ఆంజప్ప తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించి

## రోడ్ ప్రమాదాలు అరికడదాం




ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పులివెందుల, డిసెంబర్ 29 ప్రభాత వార్త :

ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్ ప్రమాదాలు అరికడదామని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో సోమవారం 6 వ రోజు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం వాలంటీర్ లచే రోడ్ ప్రమాదాల పై నిర్వహించిన అవగాహనా ర్యాలీ ని మహాత్మా గాంధీ కూడలి నుండి వారు ప్రారంభించారు. గాంధీ కూడలి నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్, పాత ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా పూల అంగల్ల కూడలి వరకు సాగిన ఈ ర్యాలీ లో సెల్ ఫోన్ వద్దుప్రణాలు ముద్దు, బైక్ ప్రయాణం లో హెల్మెట్, కారు ప్రయాణాలలో షీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్ లు చూసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించండి రోడ్ ప్రమాదాలు అరికట్టండి అనే నినాదాలతో హోరేత్తించారు. రోడ్ మార్గంలో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించమని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, ఆటో లలో పరిమితి మించి ప్రయాణికులతో ప్రయాణం ప్రమాదం అని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనాలు ఆపి విద్యార్థిని లు అవగాహన కల్పించారు.

## విద్యార్థినీపై ఉపాధ్యాయునీ దాడిని ఖండిస్తూ తల్లిదండ్రుల ఆందోళన

బద్వేలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త

గోపవరం మండలం పరిధిలోని మడకలవారి పల్లి పురపాలక పరిధిలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కోటపాటి అరుణ అనే విద్యార్థినిపై అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. అట్లూరు మండలం బాల్‌రెడ్డి బావి గ్రామానికి చెందిన కోటపాటి అరుణ క్రిస్మస్ సెలవుల నిమిత్తం ఇంటికి వెళ్లింది. సెలవులు ముగిసిన అనంతరం తల్లిదండ్రులు రెండు రోజులు ఆలస్యంగా పాఠశాలకు తీసుకురావడంతో, దీనిపై ఆగ్రహించిన ఉపాధ్యాయురాలు రవణమ్మ తల్లిదండ్రులపై దురుసుగా మాట్లాడడమే కాకుండా విద్యార్థిని అరుణను కొట్టినట్లు ఈ విషయాన్ని అరుణ తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఉపాధ్యాయురాలు రవణమ్మతో వాగ్వాదానికి దిగారు. ఈ విషయంపై ఉపాధ్యాయురాలు రవణమ్మను వివరణ కోరగా, నేను విద్యార్థిని కొట్టిన మాట వాస్తవమే, అది నా తప్పే. క్షమాపణ కూడా చెప్పాను. అయినా వారు నా మాట వినకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు అని రవణమ్మ చెబుతోంది. ఈ ఘటనపై గురుకుల పాఠశాల ఇన్‌చార్జి భానుమతిని వివరణ కోరగా, ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.



## కమిషనర్ ను సన్మానించిన బిజెపి నేత ఆది

రాజంపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



రాజపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ .లక్ష్మీనారాయణను బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. కమిషనర్కి శుభాకాంక్షలు తెలుపుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నాయి. మురికి కాలువలు, రోడ్లు అనేక వీధుల్లో చెత్తాచెదారం రోడ్లపైనే వేయడం జరుగుతుందన్నారు. కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు.

## బైపాస్ రోడ్డులో దేవుడి విగ్రహాల ఏర్పాటు

బద్వేలు, డిసెంబర్ 29, ప్రభాత వార్త



బద్వేల్ బైపాస్ రోడ్డులోని నాగుల చెరువు వద్ద గుర్తుతెలియని వ్యక్తులు శివుడు, అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేయడం కలకలం రేపింది. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా దేవుని విగ్రహాలను ఏర్పాటు చేశారనే సమాచారం అందడంతో బద్వేల్ రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించిన అనంతరం, అక్రమంగా ఏర్పాటు చేసిన శివుడు, అమ్మవారి విగ్రహాలను రెవెన్యూ వాహనంలో బద్వేల్ రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. అనంతరం విగ్రహాలను కార్యాలయం లోపల భద్రపరచి, తగిన గౌరవంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బద్వేల్ తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు మరియు రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షించారు. దేవుని విగ్రహాలను ఎక్కడో పడేయకుండా, సంప్రదాయాలకు అనుగుణంగా రెవెన్యూ కార్యాలయంలో ఉంచి పూజలు చేయడంపై బద్వేల్ ప్రజలు రెవెన్యూ సిబ్బందిని అభినందిస్తున్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీల్లో

## అద్వైత గురుకులం విద్యార్థుల ప్రతిభ

- ద్వితీయ స్థానంలో నిలిచిన బాలురు, బాలికల జట్లు



గాలివీడు, డిసెంబర్ 29(ప్రభాతవార్త):

పులివెందులలోని గురుకులం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్-14 ఖోఖో విభాగం రాష్ట్ర స్థాయి పోటీల్లో అద్వైత గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న బాలురు, బాలికల జట్లు ఖోఖో విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా. బి.ఇంద్రసేన విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. అలాగే విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ కె.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిబను వెలికితీసేందుకు పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఈ విజయానికి కీలక పాత్ర పోషించిన పీఈటీ నిమిలతను ప్రత్యేకంగా అభినందించారు.

## హిందూ సమ్మేళనం పై ర్యాలీ



దువ్వూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో సోమవారం సమ్మేళనం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దువ్వూరు, మూడిళ్ల పల్లె తదితర గ్రామాల నుండి హిందూ సోదరులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హిందువులంతా ఐక్యంగా ఉండాలని, హిందూ సమాజాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలైన సందర్భంగా ప్రతి చోటా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అభిషేకంతో ప్రారంభమైన ముక్కోటి ఉత్సవాలు





బద్వేలు అర్బన్, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):

పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి , అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమ, మంగళవారాలలో రెండు రోజులపాటు ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న విషయం తెలిసిందే ఇందులోభాగంగా సోమవారం తెల్లవారుజాము నుంచి నిర్వహించిన ముక్కోటి ఉత్సవాలు వీరేశాచార్యులు, మధు స్వామిల ఆధ్వర్యంలో కన్నుల పండువగా వివిధ ప్రత్యేక ద్రవ్యాలతో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. పట్టణ నలుమూలల నుంచి పలువురు భక్తాదులు తరలివచ్చి స్వామివారి అభిషేకాన్ని తిలకించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ గొడిసిపాటి అంకయ్య, పెంచల్‌రెడ్డి , సిద్దయ్య, రమణయ్య, మాడపూరు వెంకటరమణ, బంగారు సురేష్‌బాబు, పత్తి హరిష్, వల్లంకొండు రాఘవేంద్ర మరియు పలువురు కమిటి సభ్యులు భక్తులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బుతి చంద్రశేఖర్, సత్యనారాయణ, చంద్రశేఖర్, తోడేటి సుబ్బయ్య యాదవ్, మస్తాన్‌రాజ, సత్తారు జగదీష్, రామయ్య, పలువురు మహిళలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మంగళవారం తెల్లవారుముజాము ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో తిరుప్పావై సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 6 గంటలకు వైకుంఠ ద్వారంలో స్వామివారు భక్తులు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

